నేతలతో కేంద్రమంత్రి సమావేశం

సనత్‌నగర్: బర్కత్‌పురలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సనత్‌నగర్ నియోజకవర్గ పార్టీ నేతలతో సోమవారం సమావేశం నిర్వహించారు. సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే మర్రి శశిధర్‌రెడ్డి, మహంకాళి–సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షుడు శ్యాంసుందర్‌గౌడ్, సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు గౌతంరావు, పార్లమెంట్ కన్వీనర్ రాజశేఖరరెడ్డి, రాష్ట్ర యువ నాయకుడు మర్రి పురురవరెడ్డితో పాటు కార్పొరేటర్లు, నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు కిషన్‌రెడ్డికి శాలువాలు కప్పి సన్మానించారు.

మంత్రి పొన్నం ప్రభాకర్‌కు సత్కారం

సికింద్రాబాద్: హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్‌ను లష్కర్ జిల్లా సాధన సమితి ప్రతినిధులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. బోనాల నిర్వహణకు రూ.20 కోట్లు విడుదల చేయించడంతో సాధన సమితి సభ్యులు మంత్రిని సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా సాధన సమితి తప్రతినిధులు సాదం బాల్‌రాజ్‌యాదవ్, శైలేందర్, జగదీశ్‌గౌడ్, శ్రీకాంత్‌రెడ్డి, కృష్ణముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ

కంటోన్మెంట్: తహసీల్ కార్యాలయ ఆవరణలో ఎమ్మెల్యే శ్రీగణేశ్ మారేడుపల్లి మండల పరిధిలోని 8 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను సోమవారం అందజేశారు. మారేడుపల్లి తహసీల్దార్ (ఇన్‌చార్జి) అశోక్ కుమార్, డిప్యూటీ తహసీల్దార్ శివకుమార్, కాంగ్రెస్ నేత సంతోష్ యాదవ్ పాల్గొన్నారు.

నాలా అభివృద్ధికి నిధుల మంజూరు

చిలకలగూడ : సీతాఫల్‌మండి డివిజన్‌లో నాలా అభివృద్ధి పనులకు రూ. 9.5 కోట్ల నిధులు మంజూరైనట్లు కార్పొరేటర్ సామల హేమ తెలిపారు. జీహెచ్‌ఎంసీ ఇంజినీరింగ్ అధికారులతో కలిసి భవానీనగర్ నుంచి మహ్మద్‌గూడ వరకు నాలా పరీవాహక ప్రాంతాల్లో సోమవారం ఆమె పర్యటించారు. త్వరలోనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. జీహెచ్‌ఎంసీ ఏఈ కౌశిక్, బీఆర్‌ఎస్ నాయకులు గడ్డం అశోక్, మురళీ, సాయియాదవ్, లక్ష్మి పాల్గొన్నారు.

కట్టమైసమ్మ ఆలయ హుండీ లెక్కింపు

చిలకలగూడ : చిలకలగూడ కట్టమైసమ్మ నల్లపోచమ్మ ఆలయ హుండీని ఈఓ మహేందర్‌గౌడ్, కార్పొరేటర్ సామల హేమ పర్యవేక్షణలో ఆలయ ప్రాంగణంలో సోమవారం లెక్కించారు. మూడు నెలలకు రూ. 1.24 లక్షల ఆదాయం సమకూరగా బ్యాంక్‌లో జమ చేసినట్లు ఈఓ తెలిపారు. ఆలయ ట్రస్ట్ బోర్డు స భ్యులు దేవేందర్‌యాదవ్, జగన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు సా యియాదవ్, మురళీ, ఎక్స్‌అఫీషియో సభ్యుడు, ఆలయ ప్రధాన అర్చకుడు తిరుమలాచార్యులు, భక్తులు, ఆధ్యాత్మికవేత్తలు పాల్గొన్నారు.

అమ్మవారికి పట్టుచీర సమర్పణ

అమీర్‌పేట: అమీర్‌పేట మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి ఎల్లమ్మ అమ్మవారి కల్యాణానికి పట్టుచీర, ఒడి బియ్యం, పసుపు, కుంకుమను సోమవారం బహూకరించారు. ముందుగా ఉదయం గర్భగుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ అర్చకులకు వాటిని అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

అడ్డగుట్ట: తుకారాంగేట్‌లోని వెంకట్‌నగర్‌లో సీసీ రోడ్డు, మెట్లదారి పనులకు స్థానిక కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి సోమవారం శంకుస్థాపన చేశారు. ఏఈ వేణు, బీ ఆర్‌ఎస్ నేతలు లింగాని శ్రీను, శ్రీనివాస్‌గౌడ్, పొన్నాల రాజు, ఎల్లయ్య, వసంత, వడ్లూరి రవి, అమర్, దేవయ్య, శ్రీరాములు, శ్రీరామ్ నాయక్, ఇస్మాయిల్, శంకర్, మోహన్, రాజు పాల్గొన్నారు.

కాలయాపన తగదు

ఉస్మానియా యూనివర్సిటీ: వీసీల నియామకంలో కాలయాపన తగదని ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు అన్నారు. ఓయూ ఆర్ట్స్ కాలేజీ ఎదుట సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌ఎల్ మూర్తి, ఓయూ కార్యదర్శి రవినాయక్ మాట్లాడారు. శ్రీను, కృష్ణ, శ్రీకాంత్, రాజ్ కుమార్, యశ్వంత్ పాల్గొన్నారు.

రేపు కోదండరాం ఇల్లు ముట్టడి

ఉస్మానియా యూనివర్సిటీ: రాష్ట్రంలోని 10 యూనివర్సిటీలకు పర్మినెంట్ వీసీలను నియమించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేస్తూ ఈ నెల (10న) టీజేఎస్ అధ్యక్షుడు ప్రొ.కోదండరాం ఇల్లును ముట్టడించనున్నట్లు తెలంగాణ విద్యార్థి పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు బారి అశోక్ కుమార్ యాదవ్ సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం ప్రొ.కోదండరాం అండగా నిలిచారని అప్పుడు వీసీల పదవీ కాలం ముగిసిన మరుసటి రోజే కొత్తవారిని నియమిస్తామని చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి రెండు నెలలు గడుస్తున్న పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. టీఎస్‌పీ నాయకులు అశోక్ కుమార్ యాదవ్, గణేశ్, సందీప్, సూర్యప్రకాశ్ పేర్కొన్నారు.

రేషన్ బియ్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

బన్సీలాల్‌పేట్: రేషన్ బియ్యం తరలిస్తున్న యువకుడిని గాంధీనగర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇన్‌స్పెక్టర్ రాజు తెలిపిన వివరాల ప్రకారం.. భోలక్‌పూర్ బంగ్లాదేశ్ ఏరియాకు చెందిన ఎండీ ముజాయిద్ హుస్సేన్ (24) బైక్‌పై బోయిగూడ, బన్సీలాల్‌పేట్ పరిసర ప్రాంతాల్లో ఇంటింటికీ తిరిగి తక్కువ ధరకు రేషన్ బియ్యం కొనుగోలు చేసి మేకలమండి ప్రాంతంలో ఓ గోడౌన్‌లో నిల్వ చేస్తున్నాడు. సోమవారం నిందితుడి నుంచి 7 క్వింటాళ్ల రేషన్ బియ్యంతో పాటు బైక్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై కేసు నమోదు చేయగా ఎస్‌ఐ హరీశ్‌కుమార్ దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

సనత్‌నగర్: 'ట్రాఫిక్ నిబంధనలు పాటించి భవిష్యత్‌ను కాపాడుకోండి' అని బేగంపేట టీటీఐ ఏసీపీ శంకర్‌రాజు సూచించారు. బేగంపేట సీటీసీ పోలీస్ ట్రైనీ విద్యార్థులు, సిబ్బందికి 'రోడ్డు ప్రమాదాలు–నివారణ' అనే అంశంపై సోమవారం పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. బేగంపేట సీటీసీ ఏసీపీ శ్రీనివాస్‌నాయుడు, ఆర్‌ఐ కేఎల్ నాయుడు పాల్గొన్నారు.

హమాలీ బస్తీవాసులకు ఊరట

సికింద్రాబాద్: మెట్టుగూడ డివిజన్ హమాలీబస్తీలోని జేఎన్‌ఎన్‌ఆర్‌యూఎం గృహనిర్మాణ పథకం లబ్ధిదారులకు ఊరట లభించింది. పదేళ్లుగా వారు పడుతున్న సమస్యలపై ఎట్టకేలకు హైదరాబాద్ కలెక్టర్ స్పందించారు. త్వరగా ఇండ్లు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని సికింద్రాబాద్ ఆర్డీఓను ఆదేశించారు. పదేళ్ల క్రితమే నిర్మాణాలు పూర్తికాగా 244 మంది లబ్ధిదారుల్లో 60 మందికి మాత్రం గృహాలను కేటాయించలేదు. ఇటీవల లష్కర్ ప్రత్యేక జిల్లా ఉద్యమ సమితి అధ్యక్షుడు గుర్రం పవన్‌కుమార్ నేతృత్వంలో బాధితులు కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. అనంతరం ఎమ్మెల్యే టీ.పద్మారావుగౌడ్‌ను కలిసి కలెక్టర్‌కు లేఖ రాయించారు. ఇండ్ల పంపిణీలో సాంకేతిక సమస్యలు ఉన్నాయని త్వరలోనే పరిష్కరించి అందిస్తామని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఇందుకు స్పందించిన ఆయన ప్రక్రియ త్వరగా పూర్తిచేయాలని ఆర్డీఓను ఆదేశించారు. కలెక్టర్ స్పందనతో లబ్ధిదారుల్లో హర్షం వ్యక్తమవుతోంది.

జనం గుండెల్లో వైఎస్సార్

కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్
- రెజిమెంటల్‌బజార్‌లో జయంతి
- నాయకులతో కలసి ఘన నివాళి

రాంగోపాల్‌పేట్: దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్ అన్నారు. రెజిమెంటల్‌బజార్‌లో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆయన ముఖ్య అతిథిగా హాజరై వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంతో మంది ముఖ్యమంత్రులు వచ్చినా వైఎస్ రాజశేఖర్‌రెడ్డిది ప్రత్యేక స్థానమని అన్నారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బద్రినాథ్ యాదవ్, సంతోష్ యాదవ్, జ్యోతి, కేక్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.


వైఎస్సార్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేశ్


రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న జగదీశ్వరగుప్తా తదితరులు

రోగులకు పండ్లు పంపిణీ

గాంధీఆస్పత్రి : వైఎస్‌ఆర్‌సీపీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు తడక జగదీశ్వరగుప్తా నేతృత్వంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రిలో నిరుపేద రోగులకు పండ్లు, బిస్కట్లు, బ్రెడ్‌లను పంపిణీ చేశారు. వైఎస్‌ఆర్ ఆశయా సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో బెట్టినలంకా, ఎలిజబత్‌రాణి, విజయ్‌రాజ్, నాగు, గాంధీ మెడికో సోషల్ వర్కర్ గ్రేడ్–1 ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

బొల్లారం చింతల్‌బజార్‌లో..

రసూల్‌పురా: బొల్లారం చింతల్‌బజార్‌లోని కాంగ్రెస్ కార్యాలయంలో వైఎస్‌ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు నివాళులర్పించారు. కార్యక్రమంలో పీసీసీ సెక్రటరీ డా. నరసింహన్ కన్నన్, నాయకులు బాల్‌రాజ్, సుశీల్, వినోద్. శ్రీధర్ యాదవ్ పాల్గొన్నారు.

వాహినీనగర్‌లో..

కంటోన్మెంట్: వాహినీ నగర్‌లో సామాజిక కార్యకర్త, వైఎస్సార్ వీరాభిమాని దాసరి మణిరత్నం తన కార్యాలయ ఆవరణలో వైఎస్సార్ అభిమానులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం బోతతతయిన్‌పల్లి మార్కెట్, దివ్యాంగ్ఞన్ పరిసర ప్రాంతాల్లో కూలీలు, హమాలీలు, స్కూలు ఆయాలు తదితరులకు పండ్లు పంపిణీ చేశారు. అలాగే కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం ఆధ్వర్యంలో బోయిన్‌పల్లి బాపూజీనగర్‌లో ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన వేడుకలకు కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది, విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మహ్మద్ సిరాజ్, అజిత్ కల్యాణ్, శ్రీకాంత్, వరప్రసాద్, ప్రధానోపాధ్యాయులు ఆశీర్వాదం, షడ్రక్ తదితరులు పాల్గొన్నారు.

గాంధీభవన్‌కు తరలిన నాయకులు..

సనత్‌నగర్: గాంధీభవన్‌లో జరిగిన వైఎస్సార్ జయంతి వేడుకలకు సనత్‌నగర్ నియోజకవర్గ నేతలు తరలివెళ్లారు. బేగంపేట చెందిన విశాల్ సూదం ఆధ్వర్యంలో పలువురు నేతలు పాల్గొని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌తో కలిసి వైఎస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఓయూ క్యాంపస్ ఆర్ట్స్ కాలేజీ ఎదుట..

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ క్యాంపస్ ఆర్ట్స్ కాలేజీ ఎదుట వైఎస్సార్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి ఓయూ జేఏసీ నాయకులు డాక్టర్ గడ్డం ఆదాం, ఓయూ రీసెర్చ్ స్కాలర్, కాంగ్రెస్ నాయకులు వలిగొండ నరసింహా, పార్థు, కుమార్, అర్జున్, రమణ, కల్యాణ్, సుధాకర్, మల్లయ్య, సుబ్బారావు తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.


వైఎస్సార్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నేతలు


పండ్లు పంపిణీ చేస్తున్న దాసరి మణిరత్నం


వేడుకల్లో పాల్గొన్న విశాల్ సూదం, తదితరులు

మొక్కలను సంరక్షించాలి

సనత్‌నగర్: మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించాలని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. వన మహోత్సవంలో భాగంగా సోమవారం సనత్‌నగర్ బస్టాండ్ వద్ద పార్కులో మొక్కలు నాటారు. కార్పొరేటర్ కొలను లక్ష్మీబాల్‌రెడ్డి, హార్టికల్చర్ అధికారి జ్యోత్స్నదేవి, నాయకులు కొలను బాల్‌రెడ్డి, కాలనీవాసులు హర్‌పాల్‌సింగ్, రాజు, ఇబ్రహీం, నాయకులు ఖలీల్‌బేగ్, యాదగిరి, కరుణాకర్‌రెడ్డి, గోపీలాల్‌చౌహాన్, సురేశ్, జమీర్, సమీవుల్లా తదితరులు పాల్గొన్నారు.

తలసానిని పరామర్శించిన హర్యానా గవర్నర్


తలసాని కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న హర్యానా గవర్నర్ దత్తాత్రేయ

కంటోన్మెంట్: హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ వెస్ట్‌మారేడ్‌పల్లిలోని రాధికా కాలనీలో గల శంకర్ యాదవ్ నివాసంలో మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను సోమవారం పరామర్శించారు. గత నెల 10 న తలసాని సోదరుడు, మోండా మార్కెట్ అధ్యక్షుడు శంకర్ యాదవ్ మృతి చెందాడు. కాగా శంకర్‌యాదవ్ చిత్రపటం వద్ద నివాళులర్పించి సానుభూతి తెలిపారు. ఆయన వెంట కార్పొరేటర్ దీపిక, బీజేపీ నాయకులు చీర శ్రీకాంత్, శంకర్ యాదవ్ సోదరులు నర్సింగ్ యాదవ్, మహేశ్ యాదవ్, ధర్మేందర్ యాదవ్, సైకిలాబ్ యాదవ్ తదితరులు ఉన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

రాంగోపాల్‌పేట్: రెజిమెంటల్‌బజార్‌లోని సలూజా నర్సింగ్ హోం ప్రాంతంలో రూ. 19.70 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను ఎమ్మెల్యే శ్రీ గణేశ్ స్థానిక కార్పొరేటర్ కొంతం దీపికతో కలిసి సోమవారం ప్రారంభించారు. జలమండలి మేనేజర్ హకీం, ఈఈ సుదర్శన్, ఆంజనేయులు, ఏఈ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్లకు మరమ్మతులు

సాక్షి ఎఫెక్ట్..


బోయిగూడలో రోడ్డుకు మరమ్మతులు చేస్తున్న జీహెచ్‌ఎంసీ సిబ్బంది

బన్సీలాల్‌పేట్: సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లోని రోడ్ల మరమ్మతులకు జీహెచ్‌ఎంసీ అధికారులు శ్రీకారం చుట్టారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులను వివరిస్తూ ఈ నెల 6న సాక్షిలో 'చినుకులకే చిత్తడి' పేరిట కథనం ప్రచురితం కాగా స్పందించిన జీహెచ్‌ఎంసీ అధికారులు కదిలారు. బోయిగూడ, పద్మారావునగర్, రాణిగంజ్, బోయిగూడ ఫ్లోరా హోటల్, తదితర ప్రాంతాల్లోని రోడ్లపై గుంతలను సోమవారం పూడ్చివేశామని ఏఈ నవీన్ పేర్కొన్నారు.

అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం తగదు

సనత్‌నగర్: అభివృద్ధి పనులపై నిర్లక్ష్యం తగదని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. బేగంపేట డివిజన్‌లో వివిధ విభాగాల అధికారులతో కలి సి సోమవారం పర్యటించారు. శ్యాంలాల్‌బిల్డింగ్స్ తాతాచారికాలనీ కమ్యూనిటీ హాల్, ఎరుకల బస్తీ కమ్యూనిటీ హాల్, అంబేద్కర్‌నగర్ కమ్యూనిటీ హాళ్ల పనులు, మాతాజీనగర్‌లో డ్రైనేజీ, రోడ్ల పనులను పరిశీలించారు. అనంతరం డివిజన్ పరిధిలోని పలు అసోసియేషన్ల ప్రతినిధులు, జీహెచ్‌ఎంసీ అధికారులతో సమావేశం నిర్వహించి అభివృద్ధి పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పనులు త్వరగా పూర్తి చేసి అసోసియేషన్లకు స్వాధీనం చేయాలన్నారు. బేగంపేట కార్పొరేటర్ మహేశ్వరి, జీహెచ్‌ఎంసీ బేగంపేట సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య, ఈఈ సుదర్శన్, నాయకులు శ్రీహరి, సురేశ్‌యాదవ్, నరేశ్, ప్రవీణ్ పాల్గొన్నారు.


కమ్యూనిటీహాల్ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మాధవరం

జహంగీర్‌కు పరామర్శ..

ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై కాలు కోల్పోయిన సీనియర్ కార్యకర్త జహంగీర్‌ను ఎమ్మెల్యే కృష్ణారావు పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బీఆర్‌ఎస్ అండగా ఉంటుందని, ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు.

రైలుకింద పడి ఇద్దరి ఆత్మహత్య

సికింద్రాబాద్: రైలు కిందపడి ఇద్దరు ఆత్మహత్య చేసుకున్న ఘటనలు సికింద్రాబాద్ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం జరిగాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మల్కాజిగిరి మీర్జాల్‌గూడకు చెందిన వేమవరపు వాసు (25) ప్రైవేట్ ఉద్యోగి. వాసు తల్లిదండ్రులు తొమ్మిదేళ్ల క్రితం విడిపోవడంతో తల్లితో కలిసి మీర్జాల్‌గూడలో ఉంటున్నాడు. అయితే ఉద్యోగంతో ఆశించిన ఆదాయం రావడం లేదని వ్యాపారం చేస్తానని రూ.5 లక్షలు కావాలని తన తల్లిని అడిగాడు. అంత మొత్తం సర్దుబాటు చేయలేనని తల్లి చెప్పడంతో 20 రోజుల క్రితమే వాసు ఇంటి నుంచి వెళ్లి మళ్లీ ఈ నెల 7న తిరిగి ఇంటికి వచ్చాడు. తన సెల్‌ఫోన్‌లో తల్లిఫొటోతో పాటు ద ఎండ్ అని స్టేటస్ పెట్టిన వాసు మల్కాజిగిరి–సీతాఫల్‌మండి రైల్వేస్టేషన్ల మధ్య గల ట్రాక్ వద్దకు చేరుకుని రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మరో ఘటనలో..

బొల్లారం రైల్వేస్టేషన్ రెండో నెంబర్ ప్లాట్‌ఫాం ట్రాక్‌పై మృతదేహం ఉన్నట్టు సోమవారం ఉదయం సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతుడి వద్ద లభించిన గుర్తింపు కార్డు ద్వారా సదరు వ్యక్తి కొంపెల్లి పోచమ్మగడ్డకు చెందిన ఆలకుంట రవి (40)గా గుర్తించారు. హౌజ్‌కీపర్‌గా ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఆత్మహత్యకు గల కారణాలను వారు విచారిస్తున్నారు.

కమ్యూనిటీ హాల్, పార్క్ స్థలాన్ని పరిరక్షించాలి

లాలాపేట: లాలాపేట కమాన్ పక్కనున్న జీహెచ్‌ఎంసీ కమ్యూనిటీ హాల్ (భారత్ యూత్ క్లబ్), పార్క్ స్థలా న్ని పరిరక్షించాలని బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ పోచయ్యయాదవ్ కోరారు. ఈ మేరకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో జీహెచ్‌ఎంసీ జోనల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసినా స్పందించలేదన్నారు. దీనిపై స్పందించిన కేంద్ర మంత్రి చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారని ఆయన తెలిపారు.

పీస్ కమిటీ సమావేశం

బౌద్ధనగర్: బోనాల పండుగ సందర్భంగా వారాసిగూడ ఇన్‌స్పెక్టర్ సైదులు పీస్ కమిటీ, ఆలయాల నిర్వాహకులతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ అమ్మవారి దర్శనం, బోనాల సమర్పణకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. తొట్టెల, ఫలహార బండ్ల ఊరేగింపులకు సంబంధించిన సమాచారాన్ని ముందుగానే పోలీస్‌స్టేషన్‌లో ఇవ్వాలన్నారు. సమావేశంలో వివిధ ఆలయాల ఆర్గనైజర్లు తదితరులు పాల్గొన్నారు.

కళా సిల్క్ చేనేత వస్త్ర ప్రదర్శన

లాలాపేట: తార్నాకలోని ఐఐసీటీ స్టాఫ్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన కళా సిల్క్ చేనేత వస్త్ర ప్రదర్శన ఆకట్టుకుంటోంది. పోచంపల్లి చీరెలు, బెడ్ షీట్స్, వెస్ట్ బెంగాల్ జాందాన్ని చీరెలు, రాజస్థానీ కోటా చీరెలు, మంగళగిరి, ఉప్పాడ, చీరాల, వెంకటగిరి, ధర్మవరం చీరెలు, కలంకారి చేనేత డ్రెస్ మెటీరియల్, లక్నో చికెన్ వర్క్స్ కుర్తీలు, ఒక గ్రాము గోల్డ్ ఆభరణాలు, యువత కోసం పలు రకాలైన వస్త్రాలను అందుబాటులో పెట్టారు. ఈ నెల 22 వరకు ప్రదర్శన కొనసాగుతుందని ఉదయం 11 నుంచి రాత్రి 9 గంటల వరకు తెరిచి ఉంటుందని కళా సిల్క్ సొసైటీ ప్రతినిధి వికాస్ జైన్ తెలిపారు.

'కంటోన్మెంట్ విలీనంతో మరిన్ని ఇబ్బందులు'

కంటోన్మెంట్: కంటోన్మెంట్ ప్రాంతాన్ని జీహెచ్‌ఎంసీలో విలీనం చేస్తే స్థానికులకు మరిన్ని ఇబ్బందులు తప్పవని బోర్డు సివిలియన్ నామినేటెడ్ సభ్యుడు రామకృష్ణ అన్నారు. కంటోన్మెంట్ బోర్డు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విలీనం వల్ల టౌన్‌ప్లానింగ్, టీపీటీ తగ్గే అవకాశాలు తప్ప పెద్దగా ప్రయోజనాలు ఉండవన్నారు. భవన నిర్మాణాలు రెట్టింపు కావడంతో పాటు అదే స్థాయిలో జనాభా పెరుగుతుందని తద్వారా ట్రాఫిక్ ఇబ్బందులు, డ్రైనేజీ, తాగునీటి సమస్యలు ఏర్పడుతాయన్నారు. ఇక్కడి ఎంపీగా పనిచేసిన సీఎం రేవంత్ రెడ్డి కంటోన్మెంట్‌లో పార్టీ స్థలాన్ని కాపాడుకునేందుకు మాత్రమే బోర్డు సమావేశాలకు హాజరయ్యారని మండిపడ్డారు. కొంతమంది స్వార్థపరుల కోసమే విలీనం అంశం తెరపైకి వచ్చిందని ఆరోపించారు.